VEGA JEWELLERS
దివిలోనైనా... భువిలోనైనా.. వేగ తోడుంటే వివాహం వైభోగం అవుతుంది.
ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | USA
follow us vegajewellers

కలం కౌంటర్
KALAM COUNTER TELUGU DAILY
తెలుగు దినపత్రిక
సంపుటి : 9 సంచిక : 110
పేజీలు : 4 వెల రూ.4/-
Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor
శుక్రవారం 5 సెప్టెంబరు 2025

# చంద్రబాబు కేబినెట్ కీలక నిర్ణయం..
# ఇకపై రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం!

- యూనివర్సల్ హెల్త్ పాలసీకి ఏపీ కేబినెట్ ఆమోదం
- ప్రతి కుటుంబానికి ఏటా రూ. 25 లక్షల ఆరోగ్య బీమా
- రాష్ట్రవ్యాప్తంగా 1.63 కోట్ల కుటుంబాలకు లబ్ధి
- ఆరు గంటల్లోనే వైద్య చికిత్సకు అనుమతులు
- 2,493 నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సేవలు
- మొత్తం 3,257 రకాల చికిత్సలు అందుబాటులోకి



**అమరావతి,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆరోగ్య భద్రత దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం ఒక చారిత్రక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఏటా రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం అందించే 'యూనివర్సల్ హెల్త్ పాలసీ'కి రాష్ట్ర మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. గురువారం అమరావతిలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకున్నారు. 'ఆయుష్మాన్ భారత్ – ఎన్టీఆర్ వైద్య సేవ' పథకం కింద ఈ కొత్త విధానాన్ని అమలు చేయనున్నారు. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని అర్హులైన సుమారు కోటి 63 లక్షల కుటుంబాలకు భారీ ప్రయోజనం చేకూరనుంది. అత్యవసర సమయాల్లో వైద్యం కోసం పేద, మధ్యతరగతి ప్రజలు అప్పులపాలు కాకుండా చూసేందుకు ఈ పథకం దోహదపడనుంది. ఈ పథకం అమలులో వేగం, పారదర్శకతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇచ్చింది. వైద్య చికిత్సలకు కేవలం 6 గంటల్లోనే అనుమతులు మంజూరు చేసేలా ప్రత్యేకంగా 'ప్రీ ఆథరైజేషన్ మేనేజ్‌మెంట్' వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 2,493 నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందుబాటులో ఉంటాయి. హైబ్రిడ్ విధానంలో మొత్తం 3,257 రకాల చికిత్సలను ఈ పథకం పరిధిలోకి తీసుకొచ్చారు. ఈ పాలసీ ప్రకారం, రూ. 2.5 లక్షల లోపు వైద్య చికిత్సల క్లెయిమ్‌లను ఇన్సూరెన్స్ కంపెనీలు పర్యవేక్షిస్తాయి. రూ. 2.5 లక్షల నుంచి రూ. 25 లక్షల వరకు అయ్యే భారీ వైద్య ఖర్చులను ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ ద్వారా నేరుగా రాష్ట్ర ప్రభుత్వమే భరించనుంది. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన ఈ సమావేశంలో మంత్రులతో చర్చించిన అనంతరం సీఎం చంద్రబాబు ఈ కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు.

# మంత్రి నారా లోకేశ్‌ను అభినందించిన ఏపీ కేబినెట్...

- సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం
- ఎన్ని అడ్డంకులు ఎదురైనా డీఎస్సీని విజయవంతం చేశారంటూ లోకేశ్ పై ప్రశంసలు
- 72 కేసులు వేసినా లోకేశ్ దీటుగా ఎదుర్కొన్నారంటూ కితాబు

**అమరావతి,కలంకౌంటర్ :** ఇవాళ ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షత ఏపీ కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కేబినెట్ సహచరులు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ను అభినందించారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా, ఇచ్చిన మాట ప్రకారం విజయవంతంగా డీఎస్సీ నిర్వహించారంటూ కేబినెట్ సహచరులు... మంత్రి నారా లోకేశ్ పై ప్రశంసల వర్షం కురిపించారు. డీఎస్సీని ఆపేందుకు 72 కేసులు వేసినా, నారా లోకేశ్ దీటుగా నిలబడి ఎలాంటి అవాంతరాలు లేకుండా డీఎస్సీ ప్రక్రియను సజావుగా పూర్తి చేశారని కొనియాడారు. ఇక, పోలీసుల్లో కొందరు డీఎస్సీకి ఎంపికయ్యారని, దాంతో పోలీసు శాఖలో ఖాళీలు ఏర్పడతాయని మంత్రివర్గం అభిప్రాయపడింది. అయితే, పోలీసు శాఖలో ఖాళీలను సత్వరమే భర్తీ చేసేందుకు ఏవైనా న్యాయపరమైన చిక్కులు వచ్చినా, ఎదుర్కొందామని లోకేశ్ పేర్కొన్నారు. కాగా, ఇటీవలి డీఎస్సీలో దాదాపు 400 మంది వరకు పోలీసులు టీచర్లుగా ఎంపికైనట్టు తెలుస్తోంది.








విజయవాడ నగరంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన 72 అడుగుల కార్యసిద్ధి వినాయకుడిని దర్శించుకున్న హోం మంత్రి వంగలపూడి అనిత.
–విజయవాడ,కలంకౌంటర్ :

VAARAHI
SILKS
Threads of Luxury, Woven with love...



Patola Banaras | Kanjeevaram | Paithani | Organza | Chikankari | Soft Pattu | Muslin
Bandhini | Kanchi Tissue | Crush Tissue | Designer Tussar | Georgette | Fancy | Ikkat
VAARAHI SILKS Ph. 91000 03343 | www.vaarahisilks.com
Road No. 36, Jubilee Hills | Road No.1, Kukatpally.
SCAN TO FOLLOW US ON
INSTAGRAM FACEBOOK

జై వాసవి ! శ్రీ గురుభ్యో నమః జై జై వాసవి !!



మచిలీపట్నం అవోపా ఆధ్వర్యంలో...
గురుపూజోత్సవ ఆహ్వానము
ఉపాధ్యాయ దినోత్సవము
ది. 5-9-2025 శుక్రవారం ఉదయం 10-00 గం.లకు ఉపాధ్యాయ దినోత్సవము మన అవోపా, మచిలీపట్నం ఆధ్వర్యంలో స్థానిక బుట్టాయిపేట, పొట్టి శ్రీరాములు సెంటర్ (ఐదురోడ్ల సెంటర్) లోని శ్రీమతి అన్నం వీరరాఘవమ్మ, రాఘవరావు కళ్యాణ మందిరం నందు జరుగును.
కావున సభ్యులందరూ విచ్చేసి కార్యక్రమం జయప్రదం చేయవలసిందిగా ఆహ్వానించడమైనది.
సభ్యులందరూ సకాలంలో విచ్చేయ ప్రార్థన.
ఉదయం 10 గం.లకు అల్పాహారము ఉదయం గం. 10-30 ని.లకు ప్రార్థన
ఉదయం గం. 10-40 ని.లకు సన్మాన కార్యక్రమము
ముఖ్య అతిథి : శ్రీ కె. చంద్రశేఖరరావు గారు
జిల్లా రెవెన్యూ అధికారి మరియు అదనపు మేజిస్ట్రేట్
:: సన్మాన గ్రహీతలు ::
కారుమూరి రాజేంద్రప్రసాద్ గారు
ఎన్.వి.ఆర్. సుబ్రహ్మణ్యేశ్వరరావు గారు
తప్పసరపు రమేష్ గారు
బైసాని రఘునాధ బాబు గారు
కొల్లూరి రామమోహనరావు గారు
వెత్సా సత్యనారాయణ గారు
సమయమంతుల చిన్నయి గుప్తా గారు
పాగోలు సాయి శ్రీనివాస్ గారు
జూపూడి లలితా లత గారు
ది. 6-9-2025 జర్నలిస్ట్ డే సందర్భంగా
మన కలం కౌంటర్ దిన పత్రిక అధినేత సి హెచ్. రవికుమార్ గారు
ఫౌండర్ & కన్వీనర్ : ఆంధ్రప్రదేశ్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సేవా సంఘం వారికి సత్కారం
జి.ఎన్.వి.ఎల్.వి. ప్రసాదరావు
కార్యదర్శి
దేసు సత్య వెంకట రమణమూర్తి
అధ్యక్షులు
విద్యానిధికి విరాళములు అందచేయండి. శాశ్వత సేవలో పాల్గొనండి

## మంత్రి లోకేష్ ను కలిసిన వైస్ చైర్మన్



**చీరాల,కలంకౌంటర్ :** చీరాల మున్సిపల్ వైస్ చైర్మన్ పి సుబ్బయ్య అమరావతి లో పొట్టి శ్రీరాములు స్మృతివనం నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం లో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ను కలిసి పుష్ప గుచ్చం అందజేశారు.

## మత్తి రమేష్ చిత్రపటానికి నివాళులర్పించిన ఆంధ్రప్రదేశ అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్



**మోపిదేవి,కలంకౌంటర్ :** మోపిదేవి మండల పరిధిలోని కే. కొత్తపాలెం గ్రామంలో ఇటీవల మరణించిన గ్రామానికి చెందిన మత్తి రమేష్ సంస్మరణ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు పాల్గొని రమేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రమేష్ కుమారులను పరామర్శించారు. సతీష్, మణికంఠలను పరామర్శించి, ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో చిలకలపూడి నారాయణరావు అండ్ రాజు శ్రీనివాసరావు గ్రామ జనసేన పార్టీ అధ్యక్షుడు మతి వంశీ, కో - ఆప్షన్ సభ్యులు చందన రంగారావు, తుటారం సుబ్బారావు, మత్తి శ్రీనివాసరావు, రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ జాన్స్ లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం








**బంటుమిల్లి,కలంకౌంటర్ :** జాతీయ ఉపాధ్యాయ దినోత్స వాన్ని గురువారం బంటుమిల్లి సెయింట్ జాన్స్ హై స్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి విద్యాశాఖ అధికారి 1 ఎం మొబిన్ భాను మరియు మండల విద్యాశాఖ అధికారి 2 వెంకటేశ్వరరావు లుపాల్గొని పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం గొప్పతనాన్ని వివరించారు. విద్యార్థులు తమ జీవితాలను ఏ విధంగా తీర్చి దిద్దుకోవాలి, విద్యార్థులు ఉన్నత విలువలు, నైతిక విలువలు కలిగినటువంటి వ్యక్తులుగా తీర్చిదిద్దవలసిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని పేర్కొన్నారు. విద్యార్థులపై నేడు విపరీతమైన ప్రభావం చూపుతున్న సోషల్ మీడియా మె-ుబైల్ ఫోన్లో వంటి వాటికి దూరంగా ఉండాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సాబుజాన్ హెడ్ మిస్టరీస్ ఝూన్సీ సాబ్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## పాత బీసీ కాలనీకి మౌలిక వసతులు కల్పించాలి.. కాలనీ వాసులు



**బంటుమిల్లి,కలంకౌంటర్ :** బంటుమిల్లి మండలం నాగేశ్వరరావు పేట పంచాయతీలోని జానకి రామపురం పాత బీసీ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కాలనీవాసులు పంచాయితీ వెల్ఫేర్ అసిస్టెంట్ శశికాంత్ కు గురువారం అర్జీ సమర్పించారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మాజే టి శివ శ్రీనివాసరావు మాట్లాడుతూ బీసీ కాలనీ ఏర్పడి 46 సంవత్సరాలు అయిందని ఈనాటికి కాలనీకి ఎలాంటి వసతులు లేవన్నారు. మంచినీటి సమస్య ,రోడ్ల సమస్య, డ్రైనేజీ సమస్య ప్రధానంగా పట్టిపీడుతున్నాయన్నారు. చుట్టుపక్క ప్రాంతాల్లో అన్ని కాలనీల అభివృద్ధి అవుతున్నాయి గాని ఈ కాలనీ అభివృద్ధి కావడం లేదని ఈ కాలనీకి ప్రధానంగా మంచినీరు రోడ్లు సమస్య ఉందని సమస్య పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో జానకిరాంపురం శాఖ కార్యదర్శి మాజేటి పద్మ సిపిఎం పార్టీ నాయకులు వంగల రాజు, కాలనీ ప్రజలు, కే పద్మ కే భవాని ఎం రమాదేవి జి నాగులు జి రజిని పి సుజాత టి వెంకటేశ్వరమ్మ బి మాణిక్యం ఆర్ సాయి దుర్గ తదితరులు పాల్గొన్నారు

# దావోస్ సమ్మిట్‌లో ఆంధ్రప్రదేశ్‌కి గ్లోబల్ గుర్తింపు

**విజయవాడ,కలంకౌంటర్ :** దావోస్, స్విట్జర్లాండ్: దావోస్ లో జరుగుతున్న ప్రపంచ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల సదస్సులో ఆంధ్రప్రదేశ్‌ను అంతర్జాతీయ పెట్టుబడిదారుల ప్రధాన గమ్యస్థానంగా ప్రదర్శించారు. 2047 నాటికి రాష్ట్రాన్ని రెండు లక్షల నలుగురు వందల కోట్ల అమెరికన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే దిశగా ఎంఎస్ఎంఈ, ఎస్ఈఆర్‌పి, ఎన్ఆర్ఐ సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం ప్రపంచ భాగస్వామ్యాన్ని ఆహ్వానించింది. మంత్రి మాట్లాడుతూ, ఒక లక్షా అరవై ఆరు బిలియన్ డాలర్ల స్థూల రాష్ట్రీయ ఉత్పత్తి, పదకొండు శాతం వృద్ధిరేటుతో దేశంలోనే వేగంగా ఎదుగుతున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తోందన్నారు. రాష్ట్రానికి ఉన్న వ్యూహాత్మక బలాలు ు ఆరు పనిచేస్తున్న నౌకాశ్రయాలు (మరో నాలుగు నిర్మాణంలో), ఆరు విమానాశ్రయాలు (మూడు అంతర్జాతీయ), ఎనిమిది వేల ఆరు వందల కిలోమీటర్ల జాతీయ రహదారులు, ఇరవై నాలుగు గంటల విద్యుత్ సరఫరా, దాదాపు ఒక లక్ష ఎకరాల పరిశ్రమ భూమి




పెట్టుబడులకు ఆకర్షణగా నిలుస్తున్నాయని వివరించారు. వ్యాపార సౌలభ్యంలో దేశంలో అగ్రస్థానంలో నిలిచిన ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు వ్యాపార వేగం వైపు అడుగులు వేస్తోందన్నారు. ఇందుకోసం ఏకద్వార వ్యవస్థ 2.0 అమలు చేస్తున్నామని తెలిపారు. ఎలక్ట్రానిక్స్, ఔషధ తయారీ, ఆటోమోటివ్, పునరుత్పాదక శక్తి వంటి రంగాలలో సమూహ-ఆధారిత అభివృద్ధి విధానం రాష్ట్ర ఆర్థిక ప్రగతికి దోహదమవుతోందన్నారు. వంద డెబ్బై ఐదు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల పార్కులు, రతన్ టాటా ఆవిష్కరణ కేంద్రం ద్వారా వ్యాపారవేత్తలకు, యువతకు ప్రోత్సాహం లభిస్తోందని వివరించారు. స్థిర పెట్టుబడిపై నలభై ఐదు శాతం వరకు ప్రోత్సాహకాలు, దేశంలోనే తొలి డీకార్బనైజేషన్ ప్రోత్సాహకం వంటి విధానాలు రాష్ట్రాన్ని పచ్చ అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నాయని పేర్కొన్నారు. ఈ ప్రతినిధి బృందంలో ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి సంస్థ అధిపతి విశ్వ మనోహరన్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అంతర్జాతీయ పెట్టుబడిదారుల నుండి విశేష స్పందన లభించి, ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులు, ఆవిష్కరణలు, సుస్థిర అభివృద్ధి కేంద్రంగా మరింత బలపరిచింది.

# తురకపాలెంలోని మరణాల కారణాలపై సమగ్ర అధ్యయనం చేయాలి

- 'సర్వైలెన్స్' వ్యవస్థను పటిష్ఠం చేయాలి
- ఉన్నతాధికారులకు మంత్రి శ్రీ సత్యకుమార్ ఆదేశాలు
- తురకపాలెం మరణాలపై మంత్రి సమీక్ష



**అమరావతి,కలంకౌంటర్ :** గుంటూరు రూరల్ మండలం తురకపాలెంలోని మరణాలకు దారితీసిన కారణాలను సమగ్రంగా పరిశీలించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు. సాధారణ సరళికి భిన్నంగా జులై నుంచి సెప్టెంబరు 3వ తేదీ మధ్య 23 మరణాలు జరిగినప్పుడు.. అప్రమత్తం కావడంలో వెనకబడకూడదన్నారు. రాష్ట్ర సచివాలయంలో గురువారం మంత్రివర్గ సమావేశం ప్రారంభానికి ముందు తురకపాలెంలో మరణాలపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్, డీఎంఈ డాక్టర్ రఘునందన్ లతో మంత్రి సమీక్ష జరిపారు. గుంటూరు ప్రభుత్వ మెడికల్ కాలేజీ ల్యాబ్ నుంచి వచ్చే బాధితుల రక్త నమూనాల పరీక్షల ఫలితాలకు అనుగుణంగా త్వరలో తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలోని ప్రజలందరికీ కిడ్నీల పనితీరు పరీక్షలు, హెచ్బీఎ1సీ (షుగర్), బీపీ టెస్టులు నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. తురకపాలెం ఘటన నేపథ్యంలో సర్వైలెన్స్ వ్యవస్థలో తగిన మార్పులు చేయాలన్నారు. సమాచార సేకరణలో లోపం ఉండకూడదన్నారు. తురకపాలెంలో ఎక్కువగా నమోదైన మరణాలను ముందుగా గమనించి, విశ్లేషించడంలో జాప్యం జరిగిందని అధికారులు మంత్రికి వివరణ ఇచ్చారు. ప్రస్తుత వ్యవస్థలో క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బంది మరణాల వివరాలు, తగు కారణాల విశ్లేషణకు చేపట్టే ఏర్పాటు లేనందున తగు సమయంలో పసిగట్టలేకపోయారని అధికారులు వివరించారు. సమీక్షా సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో మరణాల వివరాలు, కారణాల నమోదుకు చర్యలు చేపడతామన్నారు. తురకపాలెంలో క్షేత్రస్థాయి పర్యటన ద్వారా గుర్తించిన అంశాలను మంత్రికి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ జి.రఘునందన్ వివరించారు. జులైలో 10, ఆగస్టులో 10, సెప్టెంబరు 3వ తేదీ వరకు ముగ్గురు ప్రాణాలు విడిచారన్నారు. తురకపాలెంలోని బాధితుల నుంచి సేకరించిన రక్త నమూనాల పరీక్షల ఫలితాలు రావాల్సి ఉందన్నారు. తురకపాలెంలోని పరిస్థితులు అదుపులో ఉన్నాయని తెలిపారు. మంత్రి ఆదేశాల మేరకు డీఎంఈ డాక్టర్ రఘు-ునందన్ తో పాటు ఇతర వైద్యుల బృందం బుధవారం నాడు తురకపాలెం గ్రామంలో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు.

# సీఎస్ విజయానంద్ ను కలిసిన మహిళా కమిషన్ చైర్ పర్సన్ శైలజ

- జాతీయ మహిళా కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి రాష్ట్రం తరుపున అధికారులు హాజరయ్యేలా చర్యలు తీసుకోమని సీఎస్ ను కోరిన శైలజ
- మహిళా కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళల రక్షణ, చట్టాలు, భద్రతపై అవగాహన కార్యక్రమాలను సీఎస్ కు వివరించిన చైర్ పర్సన్



**గుంటూరు,కలంకౌంటర్ :** జాతీయ మహిళా కమిషన్, లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి రాష్ట్రం నుండి అధికారులతో పాటు పోలీసు అధికారులను నామినేట్ చేయాలని సీఎస్ విజయానంద్ కు తెలియపరిచిన రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ శైలజ రాయ-పాటి. సెప్టెంబర్ 12 నుంచి 14 వరకు డామన డయూలో జరుగుతున్న జాయింట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ కు దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుండి అధికారులు హాజరయ్యేలా జాతీయ మహిళా కమిషన్ చర్యలు తీసుకుంది. మహిళలకు రక్షణ, హక్కులు, భద్రత, చట్టాలు, పథకాల అమలుపై అధికారులకు దిశానిర్దేశం చేయనున్న జాతీయ మహిళా కమిషన్. లింగ సంబంధిత పరిపాలన, చట్టం అమలులో పౌర, పోలీసు పరిపాలన కలసి పనిచేయడం అవసరం అనే బలమైన సిఫారసుల ఆధారంగా ఈ కార్యక్రమం చేపడుతోంది. ఈ శిక్షణలో పౌర, పోలీసు అధికారుల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం, మహిళా సంక్షేమ పథకాలు, చట్టాల అమలులో మెరుగుదల, అలాగే భారతీయ న్యాయ సంహిత (BNS) 2023, భారతీయ నగరిక సురక్షా సంహిత (BNSS) 2023 వంటి కొత్త చట్టాలపై ఉన్నతాధికారులకు తాజా పరిజ్ఞానం అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం సాగుతుంది. అదే విధంగా రాష్ట్ర మహిళా కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళల రక్షణ, హక్కులు, చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన అంశాన్ని సీఎస్ దృష్టికి తెచ్చిన శైలజ. అంతేకాకుండా మహిళల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల విజయవంతంపై సీఎస్ కు ధన్యవాదాలు తెలియజేసిన చైర్ పర్సన్. మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై హర్షం వ్యక్తం చేసిన మహిళా కమిషన్ చైర్ పర్సన్.

# చేనేత ఉత్పత్తులపై క్యూఆర్ కోడ్ తో కూడిన వీవర్ కార్డు

- అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకునేలా చేనేత వస్త్రాలు
- చేనేత వస్త్రాల వినియోగంపై ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ
- ప్రజల్లో కూడా చేనేత వాడకంపై మమకారం పెరుగుతుంది
- నేతన్నలకు 90 శాతం సబ్సిడీతో ఉపకరణాలు అందజేత
- నేతన్న కుటుంబానికి నెలకు 200, మరమగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్
- ఎస్. సవిత, రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ ల మంత్రి





**విజయవాడ,కలంకౌంటర్ :** దేశంలో అన్ని ప్రాంతాల నుంచి విభిన్న రకాల చేనేత వస్త్రాలను నగర ప్రజలకు అందుబాటులో ఉండేలా చేనేత మరియు హస్తకళల ప్రదర్శనలో ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ ల మంత్రి ఎస్. సవిత తెలిపారు. నగరంలో శ్రీ శేష సాయి కళ్యాణ వేదికలో ఏర్పాటు చేసిన "గాంధీ బునకర్ మేళా" (జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన %-% 2025) ను గురువారం మంత్రి ఎస్. సవిత, ఆంధ్రప్రదేశ్ గౌడ సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ ఛైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి ఎస్. సవిత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాకతో చేనేతకు మహర్దశ ప్రారంభమైందన్నారు. నేతన్నల అభివృద్ధికి సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే, మరోవైపు చేనేత ఉత్పత్తులకు మార్కెంటింగ్ సదుపాయాన్ని ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. రాష్ట్రంలోనూ, జాతీయ స్థాయిలోనూ చేనేత బజార్లు ఏర్పాటు చేయిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి నేతన్నలను ఆదుకునేలా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా ప్రతి నెలా చేనేత, హస్తకళల అభివృద్ధికి ఎగ్జిబిషన్స్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా తయారీదారులే ప్రత్యక్షంగా చేనేత ఉత్పత్తులను అమ్ముకునే విధంగా ఎగ్జిబిషన్స్ ఏర్పాటు చేయడం వల్ల వినియోగదారులకు తక్కువ ధరలకే చేనేత వస్త్రాలు లభిస్తాయన్నారు. స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్.టీ రామారావు దగ్గర నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వరకు చేనేతకు ఆదరణ కల్పించేందుకు కృషి చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం చెప్పిన మాట ప్రకారం నేతన్నలకు నెలకు రూ. 4,000 పెన్షన్ ను అందిస్తున్నామన్నారు. అదేవిధంగా 90 శాతం సబ్సిడీతో ఉపకరణాలు అందించటంతోపాటు లేటెస్ట్ డిజైన్స్ కు సంబంధించి శిక్షణ కూడా అందిస్తున్నామన్నారు. ఆప్కో ద్వారా పలు డిజైన్స్ ను ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నామన్నారు. ప్రజల్లో కూడా చేనేత వస్త్రాలు ధరించేలా అవగాహనకు వస్తున్నారన్నారు. నేతన్నలను ఆదరించేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి ప్రతి వారం చేనేతను ధరిస్తున్నారన్నారు. దీనివల్ల చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ పెరిగి, నేతన్నల్లో ధైర్యంతోపాటు ఆర్థిక భరోసా లభిస్తోందన్నారు. ప్రతి నేతన్న కుటుంబానికి నెలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్ల వరకూ విద్యుత్తును ఉచితంగా అందిస్తున్నామన్నారు. చేనేత ఉత్పత్తులపై నేతన్నలకు వీవర్ కార్డులు అందిస్తున్నామని, దీనివల్ల చేనేత ఉత్పత్తుల తయారీ తెలుసుకోవచ్చన్నారు. యువత, మహిళలు, చిన్న పిల్లలను ఆకట్టుకునేలా అన్ని వర్గాల వారిని ఆకట్టుకునేలా చేనేత దుస్తులను ఆన్ లైన్ లో ఉంచటంతోపాటు, డిజిటల్ ఫ్లాట్ ఫామ్స్ ద్వారా అమ్మకాలు చేస్తున్నామన్నారు.

## టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు అతిధి అధ్యాపకుల ఇంటర్వ్యూలు



**కందుకూరు, కలంకౌంటర్ :** టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ( స్వయం ప్రతిపత్తి) కందుకూరు నందు 09-9-2025 నాడు, కంప్యూటర్ సైన్స్ (1 పోస్ట్), పొలిటికల్ సైన్స్ (1 పోస్ట్), మరియు తెలుగు (1 పోస్ట్), డిపార్ట్మెంట్స్ లలో పనిచేయుటకు అతిధి అధ్యాపకుల (గెస్ట్ ఫ్యాకల్టీ) ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామని, అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లుగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత పీజీ సబ్జెక్ట్ నందు కనీసం 55 శాతం మార్కులు సాధించిన వారు (ఎస్సీ మరియు ఎస్టీ విభాగాన్ని చెందినవారికి 50%) తమ దరఖాస్తులు కళాశాల ప్రిన్సిపాల్ కి అందజేయవలసిందిగా కోరడమైనది. నెట్, స్లెట్, సెట్, పీహెచ్డీ మరియు బోధనానుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని ఆయన తెలిపారు. అర్హత గల వారు తమ యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్స్, జిరాక్స్ కాపీలతో హాజరు కాగలరు.

## అత్యుత్తమ సైన్టిస్ట్ గా డా"కౌసిక్



**కందుకూరు, కలంకౌంటర్ :** గుడ్లూరు కు చెందిన సూరపరాజు నాగేంద్ర ప్రసాదరావు,ఇప్పగుంట పద్మావతి కుమారుడు డా" సుబ్బరామ కౌశిక్ సూరపరాజు ప్రస్తుతం శ్రీ వాసవి ఇంజినీరింగ్ కళాశాల, తాడేపల్లిగూడెం లో మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్నారు. ఆయన పరిశోధనలో సాధించిన ప్రాముఖ్యతను గుర్తిస్తూ జేఎన్‌టియు కాకినాడ (జే ఎన్ టి యు కాకినాడ) తరఫున రెండు ప్రతిష్ఠాత్మక అవార్డులు అందుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమ శాస్త్రవేత్తలలో ఎంపికయ్యే టాప్ 2% సైంటిస్ట్స్ జాబితాలో స్థానం దక్కడం, అలాగే పరిశోధన పత్రాలకు లభించిన విశేషమైన సిటేషన్లు మరియు ప్రభావాన్ని గుర్తిస్తూ హై హై - ఇండెక్స్ అవార్డు ప్రదానం చేయడం జరిగింది. ఈ అవార్డులను ఆయన 2025 సెప్టెంబర్ 6న జరగబోయే 18వ జేఎన్‌టియు కాకినాడ విశ్వవిద్యాలయ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించబడే అవార్డుల ప్రదానోత్సవంలో స్వీకరించనున్నారు. ఆయన విజయం కుటుంబానికి, స్వస్థలమైన గుడ్లూరుకు, అలాగే పనిచేస్తున్న శ్రీ వాసవి ఇంజినీరింగ్ కళాశాలకు గర్వకారణంగా నిలిచింది.



చోడవరం స్వయంభూ శ్రీ విఘ్నేశ్వర స్వామి సన్నిధిలో గణపతి నవరాత్రి ఉత్సవ ముగింపు సందర్భంగా ప్రదోష వేళ విశేషపుష్ప సహిత దూర్వ అలంకరణ లో కార్యసిద్ధి గణపతి మహా స్వామి .

–అనకాపల్లి,కలంకౌంటర్ :

# నగరంలో పారదర్శకంగా నక్ష (రీసర్వే) కార్యక్రమం నిర్వహించాలి - కమిషనర్ ఎన్.మౌర్య





**తిరుపతి,కలంకౌంటర్ :** రాష్ట్రప్రభుత్వం చేపట్టిన నక్ష (రీసర్వే) కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులకు సూచించారు. కచ్చపి ఆడిటోరియంలో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో గురువారం నక్ష ఓరియెంటేషన్ కార్యక్రమాన్ని వార్డు ప్లానింగ్, అమెనిటీ సెక్రటరీలు, వి.ఆర్.ఓ లతో నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఈ సర్వే కార్యక్రమాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 10 ప్రాంతాలను పైలెట్ ప్రాజెక్టులు గా ఎంపిక చేసిందని అన్నారు. అందులో తిరుపతి నగరం ను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో చిన్న చిన్న స్థలాలు ఉండడం వలన జాగ్రత్తగా సర్వే చేయాలని అన్నారు. నగరంలోని అన్ని ప్రాపర్టీస్ క్షుణ్ణంగా సర్వే చేసేలా 50 బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వీరందరూ మీకిచ్చిన టార్గెట్ ను పూర్తి రికార్డు చేయాలని అన్నారు. ఈ సర్వే 60 రోజుల్లో పారదర్శకంగా పూర్తి చేయాలని అన్నారు. సర్వేకు వెళ్ళినప్పుడు స్థానిక నాయకులను కలుపుకుని వెళ్లాలని అన్నారు. ఈ ఓరియెంటేషన్ (శిక్షణ) కార్యక్రమాన్ని సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ముందుగా ప్రభుత్వ భూములను గుర్తించాలని అన్నారు. ఎవరు ఎటువంటి పొరపాట్లకు పాల్పడినా ఆన్లైన్ భూరికార్డుల తయారీలో ఇబ్బందులు వస్తాయని, జాగ్రత్తగా సర్వే చేయాలని అన్నారు. సర్వే పూర్తి అయిన తరువాత నగరంలోని ప్రభుత్వ, ప్రవేట్ ఆస్తులు అన్ని డిజిటల్ రికార్డింగ్ అవుతాయని, భవిష్యత్తులో ఎటువంటి న్యాయపరమైన చిక్కులు ఉండవని అన్నారు. నక్ష సర్వే కి వచ్చిన బృందానికి నగరంలోని అన్ని భవనల యజమానులు, స్థల యజమానులు భూ రికార్డు పత్రాలను చూపించి ఆన్లైన్ రికార్డుల్లో మీ స్థలాలను భద్ర పరచుకోవాలని అన్నారు. ఏపీ గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ , రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ మాట్లాడుతూ పారదర్శకమైన భూ రికార్డులు ఏర్పాటు చేసేందుకు ఈ కార్యక్రమం చేపట్టారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో అన్ని భూ రికార్డులు పారదర్శకంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టారని అన్నారు. దేశ వ్యాపితంగా 152 నగరాలు ఆంధ్రాలో 10 నగరాలను పైలెట్ ప్రాజెక్టులుగా ఎంపిక చేశారని అన్నారు. అందులో తిరుపతి ఎంపిక కావడం అదృష్టమని అన్నారు. అధికారులు, సిబ్బంది జాగ్రత్తగా, పారదర్శకంగా సర్వే నిర్వహించాలని అన్నారు. రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ అధ్యక్షులు సదాశివం, ఎస్సీ కార్పొరేషన్ మెంబర్ కుమారమ్మ, రజక కార్పొరేషన్ మెంబర్ చంద్ర, కార్పొరేటర్లు కుమారి, అనిత, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, డీసీపీ ఖాన్, తహసీల్దార్ సురేష్ బాబు, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, రవి, ఏసిపి లు మూర్తి, మధు, నగరపాలక సంస్థ సిబ్బంది, విఆర్ఓ లు, ప్లానింగ్ సెక్రటరీ లు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్వర్ణాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

## -బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జల్లి మధుసూదన్.



**తిరుపతి,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్వర్ణాభివృద్ధికి భారతీయ జనతా పార్టీ కట్టుబడి వుందని,రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించబడిన తరుణం చరిత్రాత్మకమైన ఘట్టమని జల్లి మధుసూదన్ అన్నారు. ఈ నియామకం విజయదశమి 2025 నాటికి దేశంలోనే శక్తివంతమైన ఆర్గనైజింగ్ వ్యవస్థగా నిలిచిన రాష్ట్రీయ సేవా సంఘ్ 100 సంవత్సరాల శతదినోత్సవం జరుపుకుంటున్న సమయంలో రావడం తనకు గర్వంగా ఉందన్నారు. కేవలం ఒక ఆలోచనగా ప్రారంభమైన హిందూ సంఘటన ఎన్నో ఒడిదుడుకులను అధిగమించి, నేడు భారతదేశ అధికారాన్ని శాసించే స్థాయికి ఎదగడం భారత చరిత్రలో విశిష్టమైన మార్పు అని అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వం లో భారత్ అంతర్జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలుస్తూ, పాకిస్తాన్%–%కాశ్మీర్ సమస్యలతో పాటు దేశ భవిష్యత్తు నిర్మాణంలోనూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతోందన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ జనరల్ సెక్రటరీ మధుకర్జి, జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా, జాతీయ ఆర్గనైజింగ్ జనరల్ సెక్రటరీ సంతోషి, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ దయాకర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ ,జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, జిల్లా నాయకులు టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డికి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షులు నిషిదా రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోక్ రాజు, ఇతర నాయకులు అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తలు, జిల్లా, మండల స్థాయి నాయకులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ ఎన్నో సమస్యలతో వెనకబడిన పరిస్థితిలో ఉంది. గత వైసిపి ప్రభుత్వ పాలన రాష్ట్రాన్ని మరింత వెనుకబాటుగా మార్చింది. ఈరోజు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం %–% ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమిష్టి కృషితో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తోంది. కేంద్ర ప్రభుత్వం, ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోడీ సహకారం వల్ల ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా ఎదగడానికి మార్గం సుగమమవుతోంది. ఇలాంటి సవాళ్లతో కూడిన సమయంలో తనకు అప్పగించిన ఈ బాధ్యతను ఛాలెంజ్‌గా స్వీకరిస్తున్నానన్నారు. ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా, ఎన్జీవోలు, కుల సంఘాలు, ప్రజా ప్రతినిధులు అందరి సూచనలు,సలహాలు, సహకారాలతో సమాజంలో సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తానని జల్లి మధుసూదన్ తెలిపారు. ఈ విలేకరుల సమావేశం లో వీరితో పాటు గోపి, చంద్రశేఖర్, బాలాజీ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబుకు, మంత్రి లోకేష్ కు, ఎమ్మెల్యే ఇంటూరికి కి, ఎమ్మెల్సీ శ్రీకాంత్ కు ధన్యవాదాలు- పోకూరి రాంబాబు





**కందుకూరు, కలంకౌంటర్ :** సుదీర్ఘకాలంగా తెలుగుదేశం పార్టీలో సేవలు అందించినందుకు పోకూరి రాంబాబుకు విద్యాశాఖ డైరెక్టర్ పదవి వరించింది. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా తనకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకి, అదేవిధంగా తనను ప్రోత్సహించి తనకు ఈ అవకాశం రావడంలో కీలకపాత్ర వహించిన కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరావు కి,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,కడా చైర్మన్, డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కి, APEWIDC చైర్మన్ కుప్పం రాజశేఖర్ కి,కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశంపార్టీ కుటుంబ సభ్యులందరికీ పోకూరి రాంబాబు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా తనకు వివిధ మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలిపిన మిత్రులు శ్రేయోభిలాషులు పార్టీ నాయకులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ పదవి తనకు మరింత బాధ్యతను పెంచిందని రాంబాబు అన్నారు. ఈ సందర్భంగా తన మిత్రులు గుర్రం మధు, శ్రీకాంత్, తెలుగుదేశం పార్టీ అభిమానులు, రాంబాబు అభిమానులు రాంబాబును గజమాలతో ఘనంగా సత్కరించారు.

# రాంచ్ పాలిమర్స్‌లో 45 మంది ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు నియామకాలు



**కందుకూరు,కలంకౌంటర్ :** ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం పూణేకు చెందిన ప్రముఖ పారిశ్రామిక సంస్థ రాంచ్ పాలిమర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ డ్రైవ్‌లో పాల్గొని ప్రొడక్షన్ ఇంజనీర్ పదవుల కోసం నియామక ప్రక్రియ చేపట్టింది. ఎంపిక విధానంలో సాంకేతిక రౌండ్, హెచ్ఆర్ ఇంటర్వ్యూ లను నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, మెకానికల్ విభాగాలకు చెందిన 55 మంది విద్యార్థులు పాల్గొనగా, వారిలో 45 మందిని తుది దశలో ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కె. విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ %–% "కళాశాల స్థాపన నుండి పరిశ్రమలకు కావలసిన నైపుణ్యాలతో గుణవంతులైన ఇంజనీర్లను తయారు చేయడం మా ప్రధాన లక్ష్యం. మా విద్యార్థులు సాధించిన విజయం మా కళాశాల విజన్‌కు ప్రతిబింబం. ఎంపికైన విద్యార్థులు భవిష్యత్తులో కూడా ప్రతిష్టాత్మక స్థాయిలో నిలుస్తారని విశ్వాసంగా ఉంది" అనిఅభిప్రాయపడ్డారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చదలవాడ రవికుమార్ మాట్లాడుతూ %–% "విద్యార్థుల కృషి, పట్టుదలతో పాటు అధ్యాపకుల నిరంతర మార్గదర్శకత వల్లే విజయం సాధ్యమైంది అని అన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన వారు కళాశాల యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ డ్రైవ్‌ను ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ విక్రమ్, సాహిత్య, అకడమిక్ ఇన్‌చార్జ్ మీరావలి, సుమలత, సిహెచ్. భరద్వాజ్ విజయవంతంగా సమన్వయం చేశారు.

# సీసీ కెమెరాలతో నేర పరిశోధన సులభతరం అవుతుంది

● మెరకనపల్లిని సందర్శించిన సీఐ కే.ఈశ్వరరావు ● గ్రామం మొత్తం సీసీ కెమెరాలు ఏర్పాటు : సొసైటీ చైర్మన్ సుబ్బారావు ●త్వరలో ఎమ్మెల్యే చేతులమీదుగా ప్రారంభం



**మోపిదేవి,కలంకౌంటర్ :** గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుతో ప్రతి ఒక్క నేర పరిశోధన తమకు సులభతరం అవుతుందని చల్లపల్లి సీఐ కే. ఈశ్వరరావు అన్నారు. గురువారం మోపిదేవి మండలం మెరకనపల్లి గ్రామాన్ని సీఐ ఈశ్వరరావు, ఎస్ఐ సత్యనారాయణ సందర్శించారు. గ్రామంలోని సొసైటీ ఆధ్వర్యంలో పీఏసీఎస్ వద్ద, పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ సచివాలయ ప్రధాన కూడలి వద్ద, ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో రామాలయం వద్ద, సొసైటీ చైర్మన్ సుబ్బారావు ఆధ్వర్యంలో మల్లెలమ్మ ఆలయం వద్ద, కోళ్లఫారాల వద్ద యజమాని యర్రంశెట్టి పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో మొత్తం 22 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ సత్యనారాయణ సీఐకు తెలిపారు. ప్రభుత్వ పాఠశాల ఆవరణలో అసాంఘీక కార్యకలాపాలు అరికట్టేందుకు స్కూల్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. త్వరలో ఈ గ్రామానికి ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, డీఎస్పీ తాళ్లూరి విద్యశ్రీలను ఆహ్వానించి సీసీ కెమెరాలను ప్రారంభిస్తామని సొసైటీ చైర్మన్ సుబ్బారావు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామకోటేశ్వరరావు, స్కూల్ హెచ్ఎం సౌజన్య, సొసైటీ కార్యదర్శి యన్నా శ్రీనివాసరావు, వీఆర్వో మోపిదేవి వెంకటేశ్వరరావు, టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు మెరకనపల్లి సుబ్బారావు, జనసేన గ్రామ పార్టీ అధ్యక్షులు యర్రంశెట్టి సునీల్, నీటి సంఘం డైరెక్టర్ బొందలపాటి బసవయ్య, ఆకుల శేఖర్ బాబు, ఆకుల సుబ్బారావు, యన్నా వెంకట శ్రీనివాసరావు, యర్రంశెట్టి సుబ్బారావు, మెరకనపల్లి కిషోర్, ముత్యాల పోతురాజు, యర్రంశెట్టి రాజ్ కళ్యాణ్, యర్రంశెట్టి సందీప్, సోమిశెట్టి వెంకటరమణ, బొందలపాటి బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి వేడుకల్లో నగర మేయర్ డాక్టర్ శిరీష

● వినాయక లడ్డు ను నాలుగు మాడ వీధిలో ఊరేగింపుగా తీసుకుని వెళ్లి వేలం వేసినా తిరుపతి 29వ డివిజన్ ఊటగుంట వినాయక ట్రస్ట్ పవర్ యూత్





**తిరుపతి,కలంకౌంటర్ :** తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని 29 వ డివిజన్ కార్పొరేటర్ ఆదిలక్ష్మి అధ్వర్యంలో గురువారం సాయంత్రం ఘనంగా జరిగిన వినాయక చవితి 9వ రోజు నిమజ్జన కార్యక్రమం. తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష పాల్గొని వినాయక లడ్డును నాలుగు మాడవీధుల్లో ఊరేగింపుగా తీసుకువెళ్లి వినాయక స్వామి పూజలు నిర్వహించి అనంతరం లడ్డు వేలం వెయ్యడం జరిగింది. ఊట గుంట వినాయక ట్రస్ట్ పవర్ యూత్ వారు లడ్డు వేలం పాటలో దక్కించుకున్నారు. మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా ఊటగుంట వాస్తవ్యులు ఘనంగా వినాయక చవితి వేడుకలు నిర్వహించడం విశేషం అని తెలియజేశారు. 29 వ డివిజన్ కార్పొరేటర్ ఆదిలక్ష్మి వారి కుటుంబ సభ్యులు మేయర్ డాక్టర్ శిరీషను ఘనంగా ఆహ్వానించి, సన్మానించారు. అనంతరం గణపయ్యకు పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో నగర మేయర్ డాక్టర్ శిరీష తో పాటు తదితరులు పాల్గొన్నారు. అనంతరం తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష గారికి ముందస్తు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.. 29వ డివిజన్ కార్పొరేటర్ ఆదిలక్ష్మి కుటుంబ సభ్యులు మరియు వినాయక ట్రస్ట్ పవర్ యూత్ వారు ఏర్పాటుచేసిన జన్మదినం సందర్భంగా కేక్ కటింగ్ నిర్వహించారు. మేయర్ డాక్టర్ శిరీష కేక్ కటింగ్ చేసి యూత్ కి, మహిళలకి, విద్యార్థులకు పంచి పెట్టారు.

# ఈనెల 15న జరుగు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి...

## - బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్లపల్లి పిలుపు



**బంటుమిల్లి,కలంకౌంటర్ :** బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సంక్షేమ బోర్డు పునరుద్ధరణకు జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ ఈ నెల 15వ తేదీ న బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కమీషనర్ ఆఫీస్ ముందు జరుగు నిరసనను జయప్రదం చేయాలని యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్లపల్లి వేణుగోపాలరావు పిలుపునిచ్చారు. బంటుమిల్లి కామ్రేడ్ గుండా బస్సుల ఆంజనేయులు స్మారక భవనంలో గురువారం మధ్యాహ్నం బంటుమిల్లి మండల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ముఖ్యుల సమావేశం జరిగింది. సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి వేణుగోపాలరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పోరాడి సాధించుకున్న బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సంక్షేమ బోర్డుని, గత ప్రభుత్వం 12 14 ఆర్డినెన్స్ తీసుకొచ్చి నిలుపుదల చేసిందని, దానివల్ల జిల్లాలో, రాష్ట్రంలో దాదాపుగా 22000 మంది కి పైనే క్లైమ్ లు ఆగిపోయినయి న ట్లు పేర్కొన్నారు. సుమారుగా 52 వేల కోట్ల రూపాయలు ,సంక్షేమ బోర్డు ద్వారా భవన నిర్మాణ కార్మికుల చెల్లించాల్సిన అవసరం ఉందన్నారు, ఎన్నికల ప్రచారంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే భవన నిర్మాణ కార్మికులకి సంక్షేమ బోర్డుని పునరుద్ధరిస్తామని కూటమి పార్టీలు హామీ ఇచ్చారనీ, కూటమి ప్రభుత్వ ము వచ్చిన 15 నెలల కాలంలో అనేకసార్లుగా ఎమ్మెల్యేలను మంత్రులను కలిశామని, సాక్షాత్తు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తులు చేశామని,అయినా చూస్తాం చేస్తామంటున్నారు గానీ ఎక్కడ చేసిన గొంగళి అక్కడే ఉందని ఆయన ధ్వజమెత్తారు. గత నెలలో అన్ని కలెక్టర్ ఆఫీసుల ముందు ధర్నాలు నిర్వహించామని అయినా ఫలితం లేదని, అందువలన ఈనెల 15వ తారీకు రాష్ట్ర బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కమీషనర్ ఆఫీసు ముందు నిరసన కార్యక్రమాన్నీ చేపట్టాలని యూనియన్ నిర్ణయించిందని కంచర్లపల్లి పేర్కొన్నారు., ఈ సమావేశంలో బిల్డింగ్ వర్కర్ యూనియన్ మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు, ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు లంకదాసుల అజయ్ ఘోష్,కార్పెంటరీ వర్కర్ సీనియర్ నాయకులు %+%శేషుబాబు %ాఖ% సామీమ్ షాహిద్,తాపీ వర్కర్ సీనియర్ నాయకులు కాగిత శ్రీనివాసరావు బత్తుల సాంబశివ, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు నానాజీ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు,

# జీఎస్టీ స్లాబులు తగ్గించడం చారిత్రాత్మక నిర్ణయం: కేంద్ర మంత్రి వర్మ

## -కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ

**భీమవరం,కలంకౌంటర్ :** నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తూ జాతీయ రహదారుల నిర్మాణం, కొత్త రైల్వే ప్రాజెక్టుల సాధనపై దృష్టి సారించినట్లు కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ తెలిపారు. భీమవరంలోని జిల్లా బిజెపి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జీఎస్టీ తగ్గింపు, విశాఖ స్టీల్ ప్లాంట్ భవిష్యత్తు పైన, వందే భారత్, అత్తిలిలో ఎక్స్ప్రెస్ రైళ్లకు హాల్ట్ సాధించడం, కలెక్టరేట్ నిర్మాణంపై కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ ?జాతీయ రహదారుల నిర్మాణం కోసం వందల కోట్ల రూపాయల నిధులు సాధించామని, 2,500 కోట్లతో చేపట్టాలనుకున్న ఎన్‌హెచ్ 165 వయా భీమవరం బైపాస్ రోడ్డు ప్రాజెక్టుకు అన్ని అనుమతులు వచ్చాయని అయితే, రాష్ట్ర ప్రభుత్వం సీఎస్ఆర్ రేట్లు పెంచడంతో ప్రాజెక్టు వ్యయం రూ. 3,200 కోట్లకు పెరిగిందని, అదనంగా పెరిగిన రూ. 700 కోట్లకు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కూడా అంగీకరించారని శ్రీనివాస వర్మ తెలిపారు. ఈ ప్రాజెక్ట్ కోసం 3200 కోట్లతో డిపిఆర్ కూడా సిద్ధమైంది అన్నారు.

**ఈ నెలలోనే నర్సాపురం- చెన్నై వందే భారత్**

చెన్నై-విజయవాడ వందే భారత్ రైలును నరసాపురం వరకు పొడిగించాలని రైల్వే మంత్రిని, రైల్వే ఉన్నతాధికారులను కలిసి పలుమాలు చర్చించడం జరిగిందన్నారు. కొన్ని సాంకేతిక సమస్యల వల్ల ఆలస్యమైనప్పటికీ, అన్ని సమస్యలను పరిష్కరించామని, ఈ నెలలోనే నరసాపురం నుంచి చెన్నై వరకు వందే భారత్ రైలు పొడిగింపుపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ తెలిపారు. నరసాపురం పార్లమెంట్ పరిధిలోని భీమవరం, నరసాపురం, తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్లను 'అమృత్ భారత్ స్టేషన్' పథకం కింద అభివృద్ధి చేస్తున్నట్లు కేంద్రమంత్రి వర్మ తెలిపారు. తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్ అభివృద్ధికి ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం రూ. 26 కోట్లు కేటాయించిందని, అదనంగా మరో రూ. 18 కోట్లు మంజూరు చేయించామని ఆయన పేర్కొన్నారు. అలాగే, తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్ వద్ద గూడ్స్ షెడ్ రహదారి నిర్మాణానికి రూ. 7.50 కోట్లు మంజూరు చేయించామని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ తెలిపారు.

**జీఎస్టీ భారీగా తగ్గించటం చారిత్రిక నిర్ణయం**

జీఎస్టీ అమలులో మార్పులు, సంస్కరణలు తీసుకువస్తామని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పినట్లుగానే, జీఎస్టీ కౌన్సిల్ స్లాబులను తగ్గించి చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ అన్నారు. ఈ నిర్ణయం సాధారణ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. నిత్యావసర వస్తువులు, వాహనాలు, వ్యవసాయ ఉత్పత్తులపై జీఎస్టీ భారీగా తగ్గించామని ఆయన వివరించారు.

**?ఆరోగ్య భీమాపై జీఎస్టీ తొలగింపు**

?ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించిన కేంద్ర ప్రభుత్వం, ఆరోగ్య సంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఆరోగ్య భీమా, వ్యక్తిగత భీమాలపై ఉన్న 18% జీఎస్టీని పూర్తిగా తొలగించిందని, ఇది అభినందనీయమని మంత్రి వర్మ పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గింపు నిర్ణయం ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తుంటే, బాధ్యత లేని కొన్ని పార్టీలు అర్థం లేని విమర్శలు చేయడం రాజకీయ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తున్నాయని అన్నారు. ఈ నిర్ణయాన్ని ప్రతి ఒక్కరూ స్వాగతించాలని ఆయన కోరారు.

# ప్రమాణ స్వీకారం











**కొవ్వూరు,కలంకౌంటర్ :** కొవ్వూరు అర్బన్ మండల ఆర్యవైశ్య సంఘం ప్రమాణ స్వీకారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చిన్ని రామ సత్యనారాయణ పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమం లో నుదురుమాటి శ్రీనివాస్, నారాయణ విశ్వేశ్వరరావు ,కార్పొరేషన్ డైరెక్టర్ పద్మనాభం మురళి, మట్టే ప్రసాద్ సత్యవరపు గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దృష్టిలోపం గల దివ్యాంగులకు ఎంపీసీ, బైపీసీ కోర్సులు చదవడానికి అనుమతి

## -మంత్రి లోకేష్ చొరవతో జీ ఓ విడుదల



**అమరావతి,కలంకౌంటర్ :** దృష్టిలోపం దివ్యాంగ విద్యార్థుల భవిష్యత్తుకు అడ్డు కాకూడదని, వారికి మిగిలిన విద్యార్థులతో సమానంగా అవకాశాలు కల్పించడానికి మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా చొరవ చూపారు. దృష్టి లోపం గల దివ్యాంగ విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం నుంచి ఇంటర్మీడియట్ లో ఎంపీసీ, బైపిసి కోర్సులు చదవడానికి అవకాశం కల్పించాలని నిర్ణయించారు. ఈ మేరకు కళాశాల విద్యాశాఖ జీ ఓ 278 జారీ చేసింది. తమకు సైన్స్ కోర్సుల్లో అవకాశం కల్పించాలని దృష్టిలోపం గల విద్యార్థులు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ కు విన్నవించారు. దివ్యాంగుల మనోభావాలను తెలుసుకున్న లోకేష్ వారి విన్నపాన్ని పరిశీలించాల్సిందిగా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ప్రాక్టికల్స్ పరీక్షలకు ఆ విద్యార్థులు హాజరు కావడం కష్టమని అధికారులు తెలిపారు. అందుకు ప్రత్యామ్నాయంగా వారికి లఘురూప ప్రశ్నలు ఇచ్చి ఎసెస్ మెంట్ చేయాల్సిందిగా మంత్రి లోకేష్ సూచించారు. ఈ మేరకు విధివిధానాలతో జీఓ విడుదలైంది. తమ మనోభావాలను గౌరవించి సైన్స్ కోర్సుల్లో అవకాశం కల్పించిన లోకేష్ కు దృష్టిలోపం గల దివ్యాంగులు కృతజ్ఞతలు తెలిపారు. గతంలోకి ఐఐటిల్లో ప్రవేశానికి దివ్యాంగ విద్యార్థులకు సమస్య తలెత్తినపుడు మంత్రి లోకేష్ చొరవ చూపి ప్రత్యేక జీఓ విడుదల చేయించారు.

# పి.బి. సిద్ధార్థలో దొణప్ప 30 వ వర్ధంతిసభకు 13వ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు రాక

**విజయవాడ,కలంకౌంటర్ :** విజయవాడలోని పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల తెలుగుశాఖ, చెన్నపురి తెలుగు అకాడమీ సంయుక్త నిర్వహణలో ఈ నెల 6న ఉదయం పి.బి. సిద్ధార్థ ఆడిటోరియంలో ఆచార్య తూమాటి దొణప్ప శతజయంతి సంవత్సరం సందర్భంగా 30వ వర్ధంతిసభను భారత 13వ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు ప్రారంభిస్తారని, డాక్టర్ తూమాటి సంజీవరావు రచన విశిష్ట తెలుగు దిగ్దర్శనంగ్రంథాన్ని ఆవిష్కరిస్తారని ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్ తెలిపారు. ప్రారంభసభలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, విశ్రాంత ప్రాచార్యులు డా. సూరం శ్రీనివాసులు, సిద్ధార్థ అకాడమీ ఆఫ్ జనరల్ అండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అధ్యక్షులు మలినేని రాజయ్య, కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు, సంయుక్త కార్యదర్శి నిమ్మగడ్డ లలితప్రసాద్ పాల్గొంటారని, మధ్యాహ్నం నుంచి సాయంకాలం వరకు ఆచార్య దొణప్ప రచనలపై సెమినార్ హాలులో జరిగే సదస్సుల్లో సాహితీ ప్రముఖులు, విశ్రాంత ఆచార్యులు ప్రసంగిస్తారని తెలిపారు.

# వాకాలమ్మ తల్లి ఆలయ డైరెక్టర్ గా వేములవీర వెంకటేశ్వరరావు



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** వాకాలమ్మ తల్లి దేవస్థాన పాలకమండలి సభ్యునిగా జనసేన పార్టీ నాయకులు వేముల వీర వెంకటేశ్వరరావు మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ డిసిఎంఎస్ చైర్మన్ బండిరామకృష్ణ,లిదేవస్థాన చైర్మన్ మెండుభానుమూర్తి సమక్షంలో దేవస్థాన కార్య నిర్వహణ అధికారి వెంకటేశ్వరరావు చే ప్రమాణ పత్రం చదివించి పాలక మండలి సభ్యునిగా వేముల వీర వెంకటేశ్వరరావు నియామకాన్ని ధ్రువీకరించారు. అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రాలతో వేముల వీర వెంకటేశ్వరరావుకు ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గోవిందు నాగేశ్వరరావు,గడ్డంరాజు బండిశివ, కాటంమధు, శ్రీపతిచంద్రం, కటికలసుబ్బారావు,పోసినవెంకటేశ్వరరావు,పిప్పళ్లతిరుమలరావు, పామర్తినాగరాజు,వీరనాల వీరబాబు,తోటరాజేష్ గమనిడిగరిటరాజు,తలారిబసవయ్య,తాతనాగేంద్రం,కసిలింక నాగేశ్వరావు, గంధం ఆంజనేయులు వాకాలమ్మ తల్లి ఆలయ ప్రతినిధులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# గంజాయి, మాదకద్రవ్యాల సరఫరా నెట్ వర్క్ ఆర్థికమూలాలు ఛేదించి ఉక్కుపాదం మోపండి

- సమాచార విశ్లేషణకు డ్యాష్ బోర్డు రూపొందించండి
- గంజాయి వినియోగం దుష్పరిణామాలపై విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు
- డి-అడిక్షన్ కేంద్రాల నిర్వహణకు కార్యాచరణ రూపొందించండి
- గంజాయి, డ్రగ్స్ నియంత్రణపై ఉండవల్లి నివాసంలో మంత్రివర్గ ఉపసంఘం సమావేశం
- గంజాయి సాగు విస్తీర్ణం తగ్గుదలపై ఆరా తీసిన ఉపసంఘం సభ్యులు



**ఉండవల్లి,కలంకౌంటర్ :** గంజాయి, మాదకద్రవ్యాల సరఫరా నెట్ వర్క్ ఆర్థికమూలాలు ఛేదించి వారిపై ఉక్కుపాదం మోపాలని గంజాయి, డ్రగ్స్ నియంత్రణ కోసం ఏర్పాటుచేసిన మంత్రివర్గ ఉపసంఘం అధికారులను ఆదేశించింది. రాష్ట్రంలో గంజాయి సాగు, డ్రగ్స్ వంటి ఇతర మాదకద్రవ్యాల నియంత్రణపై హోంమంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన ఉండవల్లి నివాసంలో మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. ఈ భేటీకి ఈగల్ టీం సభ్యులు, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు ఇప్పటివరకు చేపట్టిన చర్యలను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్రంలో గంజాయి సాగు విస్తీర్ణం తగ్గుదలపై మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు ఆరా తీశారు. సరిహద్దు రాష్ట్రాల్లో గంజాయి సాగు నియంత్రణకు ఆయా రాష్ట్రాలతో సమన్వయం చేసుకుని గంజాయి సాగు, రవాణాను అరికట్టాలని మంత్రివర్గ ఉపసంఘం ఆదేశించింది. కొండ ప్రాంతాల్లో గంజాయి సాగు నియంత్రణకు శాటిలైట్ చిత్రాలు, డ్రోన్ సాయంతో తీసిన ఛాయాచిత్రాలు, వీడియోలను ఏఐ ద్వారా విశ్లేషించాలని ఉపసంఘం సభ్యులు సూచించారు. గంజాయి, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అన్ని విద్యాసంస్థల్లో నెలలో ఒక శనివారం ఈగల్ క్లబ్స్ ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. గంజాయి, మాదక ద్రవ్యాల సరఫరా నెట్ వర్క్ ఆర్థిక మూలాలను ఛేదించి.. అక్రమార్కులపై ఉక్కుపాదం మోపాలని, కేసుల విషయంలో త్వరితగతిన ఛార్జిషీట్లు వేసి వారికి శిక్షలు పడేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గంజాయి, మాదక ద్రవ్యాల వినియోగ ప్రాంతాలను హాట్ స్పాట్ లుగా గుర్తించి.. క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి విలువైన సమాచారాన్ని రాబట్టాలని సూచించారు.

**సమాచార విశ్లేషణకు డ్యాష్ బోర్డు రూపొందించండి..**

గంజాయి సాగు కోసం అమాయక గిరిజనులను పావులుగా వినియోగిస్తున్నారని, అనర్థాలపై ఐటీడీఏలు, గిరిజన సంక్షేమ శాఖ ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని మంత్రివర్గ ఉపసంఘం ఆదేశించింది. గంజాయి, మాదక ద్రవ్యాలకు సంబంధించి క్షేత్రస్థాయి సమాచారం, కేసుల పురోగతి, నిఘా విభాగం సమాచారం, శాటిలైట్, డ్రోన్ చిత్రాల విశ్లేషణకు ఆర్టీజీఎస్ ద్వారా డ్యాష్ బోర్డ్ రూపొందించాలని ఉపసంఘం సభ్యులు ఆదేశించారు. గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు ఇతర రాష్ట్రాల్లో అవలంబిస్తున్న ఉత్తమ విధానాలను అధ్యయనం చేయాలి. గంజాయి, మాదక ద్రవ్యాల మత్తుకు బానిసలైన వారిని అందులో నుంచి బయటపడేసేందుకు ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో డి-అడిక్షన్ కేంద్రాల నిర్వహణకు కార్యాచరణ రూపొందించి మెరుగైన రీతిలో పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హోంమంత్రి వంగలపూడి అనితతో పాటు మంత్రులు నారా లోకేష్, కొల్లు రవీంద్ర, సత్యకుమార్ యాదవ్, గుమ్మడి సంధ్యారాణి, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఈగల్ ఐజీ ఆకే రవికృష్ణ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఎంపీ కేశినేని శివనాథ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎపి కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ జీడీమళ్ల సత్యవతి



**విజయవాడ,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుమ్మరి శాలివాహన వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన తిరువూరు పట్టణ 16వ వార్డ్ కౌన్సిలర్ జీడీమళ్ల సత్యవతి గురువారం గురునానక్ కాలనీలో విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్ లో ఎంపీ కేశినేని శివనాథ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జీడీమళ్ల సత్యవతి ను ఎంపీ కేశినేని శివనాథ్ శాలువాతో సత్కరించారు. తనకి పదవి వచ్చేందుకు సహకరించిన ఎంపీ కేశినేని శివనాథ్ కు జీడీమళ్ల సత్యవతి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు చెరుకూరి రాజేశ్వరరావు, జిల్లా పార్లమెంట్ మహిళ కార్యనిర్వహక కార్యదర్శి నాదెళ్ల నాగమణి, తిరువూరు 16వ వార్డ్ ప్రెసిడెంట్ సుంకర పద్మలత, వార్డ్ ఇన్చార్జ్ సోమవరపు శ్రీనివాసరావు, నడిమి తిరువూరు పి.ఎస్.ఎ. సోసైటీ డైరెక్టర్ వెంకట నాగేశ్వరరావు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా యూరియా సరఫరా, పంపిణీ చేస్తున్నాం

- గత ప్రభుత్వంలో కన్నా ఎక్కువ యూరియా మార్క్ ఫెడ్ ద్వారా పంపిణీ చేశాం
- కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్ కు తరలించామనే వార్త పూర్తిగా అవాస్తవం
- ఈ-కేవైసీ పూర్తయిన రైతులకు అన్నదాత సుఖీభవ నగదు జమ
- వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**అమరావతి,కలంకౌంటర్ :** రాష్ట్ర వ్యాప్తంగా రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని యూరియా సరఫరా, పంపిణీని ప్రభుత్వం పూర్తిగా పారదర్శకంగా నిర్వహిస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి ఒక్కరికి అవసరమైనంత యూరియా సమయానికి అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతి జిల్లాలో యూరియా సరఫరా, పంపిణీ వ్యవస్థను పర్యవేక్షిస్తూ, ఎక్కడా కొరత తలెత్తకుండా తగినన్ని నిల్వలు సిద్ధం చేశామని, ఏవైనా అవకతవకలు లేకుండా రైతులకు నేరుగా యూరియా చేరేలా కఠిన చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. రైతుల ప్రయోజనమే ప్రభుత్వ లక్ష్యమని, యూరియా సరఫరాలో అవినీతి, అక్రమాలకు అవకాశం లేకుండా పారదర్శక విధానాన్ని అమలు చేస్తూ, ఎక్కడ సమస్య తలెత్తినా వెంటనే పరిష్కరించేలా వ్యవస్థను ఏర్పాటు చేశామని అన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, యూరియా సమృద్ధిగా లభ్యమవుతుందని, తప్పుడు కథనాలు, మాటలు నమ్మొద్దని సూచించారు. యూరియా సరఫరా లో గత వైసిపి ప్రభుత్వం కన్నా 48,478 మెట్రిక్ టన్నుల యూరియాను అధికంగా మార్క్ ఫెడ్ ద్వారా రైతులకు పంపిణీ చేశామని మంత్రి తెలిపారు. కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్ కు తరలించామనే వార్త పూర్తిగా అవాస్తవమని అన్నారు. గత ప్రభుత్వం లో మార్క్ ఫెడ్ ద్వారా సొసైటీలకు ఎరువుల సరఫరా నిర్వీర్యం చేస్తే కూటమి ప్రభుత్వం మార్క్ ఫెడ్ ను గాడిలో పెట్టి సొసైటీలకు అధిక మొత్తంలో యూరియా సరఫరా చేసి గ్రామీణ రైతాంగానికి అందుబాటులో ఉంచిన విషయం గుర్తించాలని తెలిపారు. గతానికి భిన్నంగా మార్క్ ఫెడ్ : ప్రైవేట్ పంపిణీ నిష్పతి ని 50 : 50 నుండి 70:30 పెంచామని, మార్క్ ఫెడ్ ద్వారా (ఆర్ ఎస్ కే, పీఏసీఎస్) 20% ఎక్కువగా యూరియాను పంపిణీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిది దక్కుతుందన్నారు. 2021- 22 నుండి 2023 - 24 వరకు గత వైసిపి మూడు సంవత్సరాల సరాసరి యూరియా సరఫరా కేవలం 1,55,617 మెట్రిక్ టన్నులు కాగా ఈ ఒక్క సంవత్సరం(2025- 26)లో ఆగస్టు చివరి నాటికి 2,04,096 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు సరఫరా చేసామని అన్నారు. గతంతో పోలిస్తే ఈ సంవత్సరం యూరియా సరఫరా 31% శాతం గతం కంటే ఎక్కువ అని తెలిపారు. ఏ ఒక్క రైతుకు యూరియా అందని పరిస్థితి రాకూడదనేది ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షఅని, రైతు శ్రేయస్సు కూటమి ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు. విజిలెన్స్ రెవెన్యూ అధికారుల నిరంతర నిఘా, క్రమం తప్పని తనిఖీల ద్వారా అందుబాటు ధరలోనే మార్కెట్ లో యూరియా లభిస్తుందని, ఎటువంటి బ్లాక్ మార్కెట్ లేదని స్పష్టం చేశారు. ఎటువంటి రాద్ధాంతం చేయకుండా క్రమశిక్షణతో వరుసగా లైన్ లో సాగుతూ ఎరువులను తీసుకుంటున్న రైతులను మెచ్చుకుంటూ వాడుక భాషలో అందరికి అర్థమయ్యే విధంగా బఫే మాదిరిగా అన్న పదానికి వక్రభాష్యం పలకటం వైసీపీ వారి చౌక బారుతనానికి నిదర్శనని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక చొరవ చూపించి ఎప్పటికప్పుడు కేంద్రంతో సంప్రదింపులు జరపడం ద్వారా మన రాష్ట్రానికి క్లిష్టమైన పరిస్థితుల్లో కూడా ఇతర రాష్ట్రాల కంటే అధిక మొత్తంలో యూరియాను కేంద్రం కేటాయించిందని తెలిపారు. ఇప్పటివరకు గత ఏడాది కన్నా 87,880 మెట్రిక్ టన్నుల యూరియాను వివిధ పంటలకు రాష్ట్ర రైతాంగం వినియోగించిందన్నారు. రాష్ట్రంలో యూరియా సరఫరా, పంపిణీ విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చేస్తున్నామని, ఎక్కడ నిరసనలు లేవని ,వాటిని అణిచివేసే ధోరణి ఉత్పన్నం కాదని ఈ ప్రభుత్వం అటువంటి అణిచివేత పనులు చేయదని తేల్చిచెప్పారు. నల్లబర్లీ పొగాకు ,కోకో ,తోతాపురి మామిడి ,ఉల్లి ధరల విషయాలలో ఆ పంటలకు మద్దతు ధర లేకపోయినా సీఎం చంద్రబాబు నాయుడు చొరవతో వాటిని రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేసిన విషయాన్ని గోవర్ధన్ రెడ్డి గుర్తించాలని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

# మిలాద్ ఉన్-నబీ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు,కలంకౌంటర్ :** ప్రవక్త హజ్రత్ మొహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) జన్మదినం సందర్భంగా... వారు బోధించిన నిజాయితీ, దయ, సమానత్వం వంటి విలువలు సమాజానికి మార్గదర్శకాలు. ఈ మిలాద్ ఉన్-నబీ పర్వదినం సందర్భంగా, మనమంతా ఆ విలువలను పాటిస్తూ, శాంతి, సామరస్యం వెల్లివిరిసే సమాజాన్ని నిర్మించుకుందాం. ఈ పవిత్రమైన రోజున, ముస్లిం సోదర సోదరీమణులందరికీ కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com